మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

సోమవారం 20 నవంబర్ 2023 పేజీలు 08

# దేశ అభివృద్ధికి మారు పేరు నరేంద్రమోడీ

**-తెలంగాణలో రాక్షస పాలనను అంతం చేస్తాం జెపి నడ్డ**

**-బిజెపి గెలిస్తే 69 జి ఓ ను అమలు చేస్తాం ప్రతి ఎకరాకు నీళ్ళు అందిస్తాం**



నారాయణ పేట మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని అట్టిరాక్షస పాలన అంతం చేయాలంటే అది బిజెపితోనే సాధ్యమైతుందనీ బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపినడ్డ అన్నారు నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ మినిస్టే డియంలో ఎన్నికలలో భాగంగానిర్వహించిన విజయసంకల్ప సభను ఆదివారం నిర్వహించారు ఇట్టి సమావేశానికి ముఖ్య అథితిగా జాతీయ బిజెపి అధ్యక్షుడు జెపి నాడ్డ ఓబీసీ జాతియమోర్చ అధ్యక్షడు లక్ష్మణ్ మాజీ ఎంపి జితెందర్ రెడ్డి జాతీయ జిజేపి ఉపాధ్యాక్షురాలు డీకే అరుణ హాజరైయ్యారు ఈ సంధ్బంగా జేపీ నద మాట్లాడుతూ కొట్లాడి సాధించున్న తెలంగాణ తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర అభివృద్ధి జరగలేదని కేవలం కేసీఆర్ కుటుంబ అభివృద్ధి మాత్రమే జరిగిందన్నారు తెలంగాణలో బిజెపి అధికారంలో వచ్చిన వెంటనే బిసి నీ సిఎం చేస్తామన్నారు అంతేకాకుండా సంవత్సరంలో మహిళలకు సంవత్సరానికి నాలుగు ఉచితంగా సిలిండర్లు అందజేస్తామన్నారు అదేవిధంగా వచ్చే ఐదు సంవత్సరాలలో రెండున్నర లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు నరేంద్ర మోడీ దేశ ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారని రాష్ట్రంలో హిందూ దేవాలయాల భూములు అన్యాక్రాంతం అవుతున్నాయనరు ధరణి ద్వారా పేదల భూములను అక్రమంగా తెలంగాణ ప్రభుత్వం గుంజుకుంటుందని మండిపడ్డారు బిజెపి పాలిత ప్రాంతాల్లో పెట్రోలు డీజీలు పై 15 రూపాయలు తగ్గిస్తే ఇక్కడ మాత్రం నయా పైసా తగ్గించలేదనరు అంతేకాకుండా మొన్న మేడిగడ్డ దగ్గర జరిగిన సంఘటన చూస్తుంటే ప్రజాధనం ఏ విధంగా దుర్వినియోగామైందో తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు అంతేకాకుండా దళిత బంధు పథకంలో ముప్పై శాతం ఎమ్మెల్యేలు కమిషన్లు తీసుకుంటున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు నిరుపేద సొంతింటి కల నెరవేర్చడం కోసం కేంద్ర ప్రభుత్వం నిధులు పంపిస్తే దాన్ని తెలంగాణ ప్రభుత్వం పక్కదారి మల్లిస్తుందనరు కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీపథకాలను ప్రవేశపెట్టిందని గెలిచిన తర్వాత ఒక్క పథకం కూడా కర్ణాటకలో అమలు కావడం లేదన్నారు తెలంగాణ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ ను అమలు చేయకపోవడంతో ఎంతో మంది కరొన సమయంలో ప్రాణాలు కోల్పోయివాన్నరు పాపం కేసిఆర్ కి తగులుతుందన్నారు అనంతరం జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ మాట్లాడుతూ పక్కనే కృష్ణా నది ఉన్నా కూడా కోనేరు సాగునీరు పేట రైతులకు అందించకపోవడం దారుణం అన్నారు పాలమూరు ఎత్తిపోతల పథకం నుండి పేట జిల్లాకు సాగునీరు రావడం పచ్చి అబద్దాలని అది సాధ్యం కాదన్నారు కార్యక్రమంలో నారాయణపేట బిజెపి అభ్యర్థి రతంగుపాండ్ రెడ్డి మక్తల్ ఎమ్మెల్యే అబ్యర్తి జలంధర్ రెడ్డి దేవరకద్ర ఏమెల్యా అభ్యర్థి ప్రశాంత్ రెడ్డి కొడంగల్ ఎమ్మెల్యే అభ్యర్థి బంటు రమేష్ నారయణ పేట బిజెపి యువ నాయకుడు కే.సత్యయదవ్ తోపాటు ఆయ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో ఆకలి చావులు రక్తపాతం

**నాగర్ కర్నూల్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్**



నాగర్ కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్: 75 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ఎంతగా పరినతి చెందాలో భారత దేశంలో అంతగా ఎదగలేదని ఇతర కొన్ని దేశాల్లో ఎదిగి ఎంతగానో అభివృద్ధి చెందాయని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు .ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సాయంత్రం నాగర్ కర్నూల్ పట్టణ సమీపంలోని ఉయ్యాలవాడ వద్ద ఏర్పాటుచేసిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం ప్రసంగించారు. మిగతా 2లో



# కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే చీకటి రాజ్యం

**- ఇది తెలంగాణ బతుకుదెరువును నిర్ణయించే ఎన్నికలు..**

**- కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే కరెంట్ వనపర్తి బీఆర్ఎస్ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**






వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే చీకటి రాజ్యం వస్తుందని వనపర్తి బీఆర్ఎస్ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి మండలం చిమన గుంట పల్లి,చిట్యాల, తూర్పు తండా ల్లో ఆయన ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఇప్పుడు జరుగబోయే ఎన్నికలు బతుకు దెరువును నిర్ణయించే ఎన్నికలన్నారు . కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేస్తే కరెంటు కట్ అన్నారు. ఎంతో కష్టపడి నీళ్లు తీసుకుని రావడం వల్ల పంటలు పుష్కలంగా పండుతున్నా యన్నారు .రూ.2016 వేల ఫించన్ రూ.5 వేలకు పెంచుకోబోతున్నామని,రైతులకు పెట్టుబడుల ఖర్చు పెరుగుతున్న నేపథ్యంలో రైతు బంధును కూడా రూ.16 వేలు చేయాలనీ నిర్ణయం తీసుకున్నామని ఆయన చెప్పారు. మిగతా 2లో

# కసిరెడ్డి సమక్షంలో బారిగా చేరికలు



కల్వకుర్తి మేజర్ న్యూస్ : కల్వకుర్తి మున్సిపాలిటీకి చెందిన మాజీ కౌన్సిలర్ మబ్బు రామరాజు తో పాటు 50 మంది యువ నాయకులు కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ ల పై ఉన్న నమ్మకంతో భారీగా కాంగ్రెస్ పార్టీ లో స్వచ్ఛందంగా చేరుతున్నట్లు తెలిపారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి వస్తేనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్, కల్వకుర్తి మున్సిపాలిటీ కౌన్సులర్ లు ఏజాస్, గోరటి శ్రీనివాసులు, నాయకులు సతీష్, వర్కల భాస్కర్ రెడ్డి, ప్రవీణ్, సంతు యాదవ్, దున్న సురేష్ తదితరులు అన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో ఆకలి చావులు రక్తపాతం

***మొదటిపేజీ తరువాయి...*** ఒక కుండ, కూరగాయలు కొంటే నేర్రెలు పుచ్చులు ఎలా పరిశీలించుకుంటామో అలాంటిది ఒక ఎమ్మెల్యేను ఎన్నుకునేటప్పుడు జాగ్రత్తగా పరిశీలించాలని ప్రజలను కోరారు. వ్యక్తులతో పాటు పార్టీల చరిత్ర, నడవడిక, ప్రజాసేవ పట్ల వారి దృక్పథం గురించి ఆలోచించాలన్నారు. ఇందిరమ్మ రాజ్యం తెస్తామని కాంగ్రెస్ వారు చెబుతున్నారని ఇందిరమ్మ రాజ్యంలో ఆకలి చావులు, రక్తపాతం, మతకల్లోలాలు, ఎన్కౌంటర్లు తప్ప ఏమున్నాయి అంటూ ప్రశ్నించారు. అలాంటి ఇందిరమ్మ రాజ్యం మనకొద్దని అన్నారు తెలంగాణ వచ్చిన తర్వాత సాగునీటి వసతి పెరిగి తెలంగాణలో మూడు కోట్ల టన్నుల వరి ధాన్యం పండుతుందన్నారు. ఎన్నికలలో గెలిచిన నెల రోజుల్లోనే నాగర్ కర్నూల్ కు ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. 10 సంవత్సరాల ముందు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం నాగర్ కర్నూల్ పట్టణం ఎలా ఉందో ఆలోచించుకోవాలన్నారు. మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ మిత్రుడు సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి అన్నారు. రుణమాఫీ తర్వాత మిగిలిన రుణాలను కూడా మాఫీ చేయాలని కోరారు. రైతుబంధు ఇతర కేసీఆర్ పథకాలను ఆయన కొనియాడారు. తాను మర్రి ఈ ప్రాంతంలో కలిసి పనిచేసి అభివృద్ధి చేస్తామని అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లాకు ఇంజనీరింగ్ కళాశాల ఐటీ హబ్ మంజూరు చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. నాగర్కర్నూల్ ఎంపీ రాములు ఇతర ప్రజాప్రతినిధులు పార్టీ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే చీకటి రాజ్యం

***మొదటిపేజీ తరువాయి...*** గ్యాస్ సిలిండర్ ధర పెంచేది.., తగ్గించేది కేంద్రం పరిధిలో ఉంటుందని, కానీ , ఎంత పెరిగిన ప్రజల మీద భారం పడకుండా రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ భరించి రూ.400 లకే సిలిండర్ ఇవ్వాలని నిర్ణయించాఉన్నారు.ఇప్పటి వరకు భూమి ఉన్న వాళ్లకు రైతు బంధు ఇస్తున్నామని, కానీ భూమి లేని వారి పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని అర్హులైన వారికి కెసిఆర్ భీమాను అమలు చేయబోతున్నామని ఆయన తెలిపారు. తెలంగాణ రాకముందు సాగు నీళ్లు లేక ముందు వ్యవసాయం, గ్రామాలు ఎలా ఉండేవని, నేడు తెలంగాణ వచ్చిన తరువాత, సాగునీళ్లు వచ్చిన తరువాత పంట పండని భూమి లేదన్నారు. కరెంట్ లేక పంటల దగ్గర కావలి ఉండి పంటలకు నీళ్లు పెట్టుకున్న సందర్భాల చీకటి కాలం నుంచి కాంగ్రెస్ హయాంలో రైతులు అనుభవించా రన్నారు.నేడు 24 గంటల కరంటు రైతన్నలకు అందుతుందన్నారు.10 ఏండ్ల కింద కాన్పులు అయినా వారి కష్టాలను అడగండ , నేడు కాన్పుల అయిన వారి సంతోషం అడగండి తెలుస్తుందన్నారు. తాను చేసిన పని మీ కండ్ల ముందు ఉందని, చేయని పనిని చేసినట్లుగా ఎప్పుడు చెప్పుకోనన్నారు. నిరుపేదల మహిళలకు అర్హులైన వారికీ గృహలక్ష్మి పథకం, అదేవిదంగా సౌభాగ్య లక్ష్మి పథకం ను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.తండాలకు గతంలో వెళ్లాలంటే మట్టి రోడ్లు ఉండేవని, కానీ, నేడు తాండలను గ్రామ పంచాయతీలుగా మార్చడం తో పాటు ప్రధాన రోడ్లను తారు, సిసి రోడ్లను వేయించడం జరిగిందన్నారు.

ఈ నెల 30 వ తేదిన 2వ నంబరులో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ తో ఆశీర్వదించాలన్నారు.

మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో యువకులు పార్టీలో చేరికలు...

బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం జిల్లా కో ఆర్డినేటర్ ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో 30 మంది చీమనగుంట పల్లి గ్రామానికి చెందిన యువకులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ చేరారు.అదే విధంగా మాజీ ఎంపిటిసి తిరుపతయ్య చేరారు. మంత్రి వెంట జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, శిక్షణ తరగతుల జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, భూపేష్ కుమార్, జిల్లా గిరిజన సంఘం అధ్యక్షులు జాత్రు నాయక్,మండల అధ్యక్షులు మాణిక్యం, యువజన సంఘం అధ్యక్షులు చిట్యాల రాము సింగిల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, వెంకట్రావు, సుదర్శన్ రెడ్డి, ఎంపిటిసి ధర్మ శాస్త్రి,రాజేశ్వరమ్మ సుధాకర్, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్

అల్లంపూర్ మేజర్ న్యూస్: అల్లంపూర్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్ రోజురోజుకు ప్రచారంలో దూసుకుపోతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో సోనియా గాంధీ 6 గ్యారంటీలను ప్రకటించడంతో వాటికి ఆకర్షితులను ప్రజలు మహిళలు రైతులు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆలోచనతో ఓటర్లు ముందుకు వెళుతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆదివారం రోజు అల్లంపూర్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్ తనయుడు దీపక్ ప్రజ్ఞ కార్యకర్తలతో పెద్ద ఎత్తున రాత్రి ప్రచారం నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు పెద్ద ఎత్తున పథకాలు అమలు చేయడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ ని ఒకసారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు ధర్మరాజు నరసింహ రామకృష్ణ ఆసిఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ మహోత్సవంలో పాల్గొన్న సర్పంచ్



కౌకుంట్ల మేజర్ న్యూస్: కౌకుంట్ల మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ మాధవరెడ్డి, అనిత, దంపతుల వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని దంపతులను ఆశీర్వదించిన కౌకుంట్ల మండల సర్పంచ్ స్వప్న కిషన్ రావు, వార్డ్ నెంబర్ రవీందర్ రెడ్డి, పెద్దలు భాగ్యమ్మ, శ్రీనివాస్ రెడ్డి, శంకరయ్య, రఘు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 6 గ్యారెంటీలు పేద ప్రజలకు మేలు





కృష్ణ మేజర్ న్యూస్ : కాంగ్రెస్ 6 గ్యారెంటీలు పేద ప్రజలకు మేలు చేస్తుందని మక్తల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని ఎన్నికల ప్రచారంలో భాగంగా మారుతినగర్,వాసవి నగర్ లో ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి ఇంటింటి కి తిరుగుతూ కాంగ్రెస్ మేనిఫెస్టో లో అంశాలను వివరిస్తూ ప్రచారం చేశారు.ఈనెల 30 నా జరగబోయే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ కేతనం ఎగిరేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రశాంత్ రెడ్డి, కొత్తకోట సిద్ధార్థ రెడ్డి, మండల అధ్యక్షులు, సినియార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మన్న తిరిగి గెలుపొందడం ఖాయం

**-ప్రచారంలో ప్రజల నుంచి మంచి స్పందన -మాజీ ఎంపీపీ నర్సింలు, సర్పంచ్ బచ్చిరెడ్డి**



రాజాపూర్, మేజర్ న్యూస్ : భారత రాష్ట్ర సమితి జడ్చర్ల శాసనసభ ఎమ్మెల్యే అభ్యర్థి చర్లకోల లక్ష్మారెడ్డి తిరిగి గెలుపొందడం ఖాయమని మాజీ ఎంపీపీ అన్మగళ్ళ నర్సింలు, రాజాపూర్ గ్రామ సర్పంచ్ కప్పెరి బచ్చిరెడ్డి పేర్కొన్నారు.గత రెండు రోజుల నుంచి రాజాపూర్ మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తుండగా ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు.ఏ గడపకు వెళ్లినా తాము తిరిగి కారు గుర్తుకే ఓటు వేస్తామని చెబుతున్నట్లు వారు పేర్కొన్నారు.జడ్చర్ల శాసనసభ్యునిగా చర్లకోల లక్ష్మారెడ్డిని తిరిగి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని వారు ధీమా వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి కేసీఆర్, తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే తిరిగి లక్ష్మన్నను గెలిపిస్తాయని వారు అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ ఎన్నికల ప్రచారంలో రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇంటింటికి బిఆర్ఎస్ ప్రచారం



పెబ్బేర్ మేజర్ న్యూస్ : ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గంలో సింగిరెడ్డి గెలుపు ఖాయమని బిఆర్ఎస్ నాయకుడు వాసుదేవా రెడ్డి అన్నారు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం రంగాపురం గ్రామంలో వారి ఇంటింటికి తిరుగుతూ వనపర్తి అభ్యర్థి మంత్రి సింగిరెడ్డికి భారీ మెజార్టీ రావాలని ప్రచారం నిర్వహించారు. టిఆర్ఎస్ పార్టీ సీఎం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తూ వివరించడంతో ప్రజల అభిప్రాయాలు కూడా తెలుసుకుంటూ అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ మరగల సుజాత రాజశేఖర్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి అన్ని కులాలకు మతాలకు తేడా లేకుండా అలాగే మాదిగల సంక్షేమానికి వనపర్తి నియోజకవర్గానికి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేసిన అభివృద్ధి చెప్పుకోనంత చేశారని అన్నారు. ఈసారి వనపర్తి నియోజకవర్గం అభ్యర్థి సింగిరెడ్డి భారీ మెజార్టీతో గెలిపిద్దామని వారన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కావలి వెంకటస్వామి, సర్పంచ్ గట్టయ్య,ఎంపీటీసీ రామచంద్రమ్మ గోవింద్,ఉప సర్పంచ్ చంద్రకళ బుచ్చన్న,వేణుగోపాల్ రెడ్డి, మిద్దె రాములు, పెద్దింటి సంజీవులు, మాజీ వార్డ్ నెంబర్లు,పెండెం రాములు, మన్యం,బంగారం, సోలాపురం బీసన్న, కృష్ణ,సోషల్ మీడియా కన్వీనర్ కర్ణాకర్, బండమీది రాముడు, మండ్లా నరేష్, బండమీది చెన్నయ్య, తెలుగు బాలరాజు,మాండ్ల కృష్ణయ్య, శంకర్,దిలీప్, హనుమంతు,చెన్న రాయుడు, విక్రమ్, బొజ్జన్న, ఆంజనేయులు, కురుమన్న,సాయమ్మ ,అనిల్ నాగరాజు,పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలోకి జోరుగా కొనసాగుతున్న చేరికలు...



వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ : వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తుడి మేఘారెడ్డి సమక్షంలో రాజనగరం గ్రామస్తులు ఆదివారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు.మాజీ సింగల్ విండో డైరెక్టర్ డి రాములు, మాజీ సింగల్ విండో డైరెక్టర్, మలిదశ ఉద్యమకారుడు నక్క గిర్ని రాములు, మాజీ వార్డ్ మెంబర్ మొగులయ్య , మలి దశ ఉద్యమకారుడు డి రామచంద్రయ్య, సీనియర్ నాయకులు అమ్మటి గోపాల్, హరిజన్ నాగన్న, ఆర్.ఎం.పి మాల మహానాడు మండల కన్వీనర్ ఎం వెంకటేష్ , హిందుస్తాన్ ఫ్రెండ్లీ డ్రైవర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రమేష్, సందచంద్రాయుడు, సంద శ్రీనివాసులు, ఉమ్మల సురేష్, ఎరుపుల రాములు, బోయ్య నరేష్ ,ఎస్ రవి, డి సుదర్శన్, చివ్వ బండలయ్య ,కమ్మరి విష్ణు తదితరులకు కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జి శ్రీనివాసులు సిహెచ్ కృష్ణయ్య ఎం రఘు ఈ కురుమూర్తి ఎస్ నాగిరెడ్డి జి రామకృష్ణ ఉప్పరి నాగన్న ఆంజనేయులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యం తోనే మన బతుకులు బాగు పడతాయి

**జిల్లా బీఎస్పీ ఇంచార్జీ రాంచంద్రయ్య.**



నవాబ్ పేట మేజర్ న్యూస్ : బహుజన రాజ్యం తోనే మన బతుకులు బాగు పడతాయి అని బీఎస్పీ జిల్లా ఇంఛార్జి రామచంద్రయ్య అన్నారు.ఆదివారం ఇంటింటి ప్రచారం లో భాగంగా ప్రజలతో మమేకమైన వారి సమస్యలను గురించి తెలుకొంటూ ప్రచారం కొనసాగించారు.రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ తన పదవీ త్యాగం చేసి బహుజన ప్రజలకు సేవ చేయాలనే చిత్తశుద్ధి పట్టుదల తో బీఎస్పీ పార్టీ లోకి వచ్చి రాష్ట్రంలో బహుజన ప్రజలకు అండగా నిలిచారు అని అన్నారు. జడ్చర్ల అసెంబ్లీ ఎన్నికల్లో బీఎస్పీ పార్టీ నియోజకవర్గ అభ్యర్థిగా శివ కుమార్ గారి గుర్తు ఏనుగు గుర్తుకు ఓటు వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీకాంత్ ముదిరాజ్ బీవీఎఫ్ మండల ఇంఛార్జి అజయ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం



పెద్దమందడి మేజర్ న్యూస్ : పెద్దమందడి మండలం చిలుకటోనిపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ వనపర్తి నియోజకవర్గం లో బలపరిచిన అభ్యర్థి బి అనుజ్ఞ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆదివారం రోజు చిలకటోని పల్లి గ్రామంలో గడపగడప ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే ఏడాదికి ఫ్రీగా నాలుగు గ్యాస్ సిలిండర్లు. మహిళా రైతుల కోసం ప్రత్యేకంగా మహిళా రైతు కార్పొరేషన్ ఏర్పాటు. మహిళా సాధికారతే గేయంగా 10 లక్షల ఉద్యోగాలు. డిగ్రీ ప్రొఫెషనల్ కోర్సులు చదివే విద్యార్థులకు ఉచిత లాప్టాప్ లు. నవజాత బాలికపై రెండు లక్షల పిక్స్ డిపాజిట్లు సింగరేణి ఉద్యోగులకు ఐటీ రియంబర్స్మెంట్ హైదరాబాదులో రవాణా రోడ్లు పారిశుద్ధ్య ముంపు ట్రాఫిక్ మొదలగు సమస్యల పరిష్కారాలపై ప్రత్యేక దృష్టి. కాలేశ్వరం ప్రాజెక్టుపై సమగ్ర సమీక్ష. నిజం షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ. అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు. అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు మరియు కొత్త ఇల్లు నిర్మాణం. అర్హులకు కొత్త రేషన్ కార్డులు. నాణ్యమైన రేషను ప్రజలకు అందేలా పారదర్శక వ్యవస్థ తద్వారా ఆహార ధాన్యాల అక్రమ రవాణాను నివారిస్తాం. అని ప్రజలకు తెలుపుతూ రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీని గెలిపించాలని వారు కోరారు. వనపర్తి నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన అభ్యర్థి బి అనుజ్ఞ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని యువత ప్రోత్సాహంతో ముందుకు సాగుతున్న అనుజ్ఞ రెడ్డికి సహకరించాల్సిన అవసరం మనకు ఎంతైనా ఉందని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అశ్విని నందకుమార్ దూల విటల్ రెడ్డి దూల స్వాతి పెద్దమందడి మండల అధ్యక్షుడు ఎస్ రమేష్ ఉపాధ్యక్షుడు సతీష్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ లోకి క్రిస్టియన్ మైనారిటీ సంఘం పెద్దలు



మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :- జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బండా సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు క్రిస్టియన్ మైనారిటీ సంఘం పెద్దలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.పార్టీలో చేరిన జి.పి.పాల్ , సుజయ్ కుమార్ , ప్రశాంత్ , భూషణం , జైపాల్ , రాజు తదితరులు కాంగ్రెస్ పార్టీ లో చేరినారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు సి జె బెనహర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరా గాంధీ 106 వ జయంతి వేడుకలు

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్



పెద్దమందడి మేజర్ న్యూస్ : పెద్దమందడి మండల కేంద్రంలో, ఉక్కు మహిళ భారత దేశపు తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ 106 జయంతి సందర్భంగా, పెద్దమందడి మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ జయంతిని, మండల కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పెంటన్న పెద్దమందడి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్వకేట్ త్రినాథ్ మాజీ సర్పంచు ఎస్సీ సెల్ కార్యదర్శి గట్టు మన్నెం వాకిటి శ్రీనివాసులు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గట్టు దయాకర్ సింగల్ విండో డైరెక్టర్ వాకిటి నరేష్ పెద్దమందడి గ్రామ మాజీ ఉపసర్పంచ్ జాహిద్ మండల కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ కుమార్ అతిక్ కావేల శ్రీను తదితరులు పాల్గొనడం జరిగింది.

## యువకులు స్వశక్తి తో ఎదగాలి

### ఫ్రెండ్స్ చాయ్ షాప్ ను ప్రారంభించిన అభిమన్యురెడ్డి





రాజాపూర్, మేజర్ న్యూస్ : యువకులు స్వశక్తితో ఎదుగుతూ సమాజంలో రాణించాలని, భారత రాష్ట్ర సమితి యువ నాయకులు చించోడు అభిమన్యు రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం రాజాపూర్ మండలం ముదిరెడ్డిపల్లి గ్రామ జాతీయ రహదారిపై ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన ఆనంద్, మహేష్ నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్రెండ్స్ చాయ్ షాపును అభిమన్యు రెడ్డి ప్రారంభించారు.షాప్ ను ప్రారంభించిన అనంతరం ఆయన టీ తాగి నూతనంగా టి షాపును ఏర్పాటు చేసిన యువకులను అభినందించారు. చిన్నచిన్న వ్యాపారాలు ప్రారంభిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని షాప్ యజమానులైన ఆనంద్, మహేష్ కి అభిమన్యు రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, ఎంపీటీసీ సభ్యులు శేఖర్ గౌడ్, జర్నలిస్ట్ మహేష్ టీ తాగి వ్యాపారంలో దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ముదిరెడ్డిపల్లి సర్పంచ్ పెంటయ్య, ఉప సర్పంచ్ వెంకటయ్య గౌడ్, రాయపల్లి సర్పంచ్ గంగాధర్ గౌడ్, బీబీనగర్ సర్పంచ్ గోవింద నాయక్, నర్సింగ్ తండా సర్పంచ్ తనయుడు నరసింహ నాయక్, ఉప సర్పంచ్ మహిపాల్ తదితరులు ఉన్నారు.

## జోరుగా సంత బజార్లో కాంగ్రెస్ ప్రచారం



తిమ్మాజిపేట మేజర్ న్యూస్ : తిమ్మాజిపేట మండల కేంద్రంలో ఆదివారం సంత బజారులో కాంగ్రెస్ పార్టీ నాయకులు దానం బాలరాజ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రాజేశ్వర్ రెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అధికారంలోకి రాగానే 6 గ్యారంటీ స్కీం లను అమలు చేస్తుందని వివరించారు.మహిళలకు ప్రతీ నెల 2500 వేలు కేవలం 500 కే వంట గ్యాస్ సిలిండర్ ఆర్టీసీ బస్సులో మహిళలు ఉచిత ప్రయాణం ప్రతీ ఏటా రైతులకు కౌలు రైతులకు ఎకరానికి 15,000 వేలు వరి పంటకు 500 బోనస్ ప్రతి కుటుంబానికి ప్రతీ నెల 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇల్లు లేని వారికి ఇంటి స్థలం ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు. ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం. విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు.ప్రతీ మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, నేత కార్మికులు, ఎయిడ్స్, ఫైలేరియా బాధితులకు నెలకు రూ.4,000 పింఛన్. పేదలకు 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా ఈ పతకాలన్ని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినవెంటనే అమలు అవుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ రావూఫ్ మాధవులు జంగుడు నరసింహ బాలు నాయక్ రమేష్ రోషిత్ సాయి లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థిని గెలిపిస్తే సంక్షేమ రాజ్యం వస్తుంది.శ్వేతా దాస్.





నవాబ్ పేట మేజర్ న్యూస్ : నవాబ్ పేట మండల కేంద్రంలో బీజేపీ అభ్యర్థి చిత్తరంజన్ దాస్ కి మద్దతు తెలిపుతూ ఆయన కూతురు శ్వేతా దాస్ ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళిన ఘనత బీజేపీ పార్టీకి దక్కింది అని అన్నారు.తెలంగాణ రాష్ట్రం లో బీజేపీ అధికారంలోకి వచ్చాక విద్య,వైద్యం ఉచితం మరియు మేనిఫెస్టో లో ఉన్న అన్ని అంశాలను దృష్టిలో ఉంచుకుని పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు కృషి చేస్తారని తెలిపారు.కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం చేశారు.పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇతర పార్టీల నుండి బయటకి వచ్చిన పలువురు కార్యకర్తలకు కండువా కప్పి ఆహ్వానించారు.

## దేశాభివృద్ధి కోసం ఇందిరాగాంధీ కృషి - టి పి సి సి ఉపాధ్యక్షులు ఉబేదుల్లా కొత్వాల్



మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :- దేశాభివృద్ధి కోసం మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ విశేష కృషి చేశారని టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఇందిరాగాంధీ జయంతి నిర్వహించారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కొత్వాల్ మాట్లాడుతూ, ఇందిరాగాంధీ తన హయాంలో బ్యాంకులను జాతీయం చేయడం, రాజభరణాలను రద్దు చేయడంలాంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారని కొనియాడారు. భూసంస్కరణల ద్వారా పేదలకు ఉచితంగా భూములు పంచిపెట్టిన ఘనత ఆమెకే దక్కిందని అన్నారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన గొప్ప నాయకురాలని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు సంజీవ్ ముదిరాజ్, వినోద్ కుమార్, సీనియర్ నాయకుడు చంద్రకుమార్ గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు సిరాజ్ ఖాద్రీ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై పడ్డ గోతులను పూడ్చిన సామాజికవేత్త

## -ప్రజల రాకపోకలకు తొలగిన ఇబ్బందులు -సామాజికవేత్త షేక్ అబ్దుల్ జహంగీర్‌కు అభినందనలు వెల్లువ



కౌకుంట్ల మేజర్ న్యూస్: ఆ రోడ్డు పూర్తిగా గోతులమయమైంది... దీంతో గత కొన్ని నెలలుగా ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి.. ఈ రోడ్డు గురించి అధికారులు ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. అదే కౌకుంట్ల- పుట్టపల్లి మధ్యలోనే రహదారి. ప్రతిరోజు ఈ రోడ్డు పైనుండి కొన్ని వందల మంది వివిధ పనుల నిమిత్తం దేవరకద్ర తదితర ప్రాంతాలకు వెళు తుంటారు. అయితే రోడ్డు గోతులమయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు. ఈ విషయాన్ని ఆయా గ్రామస్తులు సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అయినా స్పందన కరువైంది. ఈ తరుణంలో ఈ రోడ్డుపై నుండి వెళ్లే వాహన చోధకులు పడుతున్న ఇబ్బందుల పై ఇటీవల సూర్య దినపత్రికలో.. దారంతా తూట్లు.. ప్రయాణికులకు పాట్లు.. అనే శీర్షిక కథనం ప్రచురితమైంది. దీనికి కాకుంట్లకు చెందిన ప్రముఖ సామాజిక వేత్త షేక్ అబ్దుల్ జహంగీర్ స్పందించారు. రోడ్డుపై గోతులను తన సొంత ఖర్చులతో పూడ్చడానికి ముందుకు వచ్చారు. గత రెండు రోజులుగా రోడ్డుపై పడ్డ గోతులను ఆయన తన సొంత డబ్బులతో పూడ్చి వేయించారు .దీంతో ఈ రోడ్డుపై వాహనాచోదకుల రాకపోకలు సజావుగా సాగుతున్నాయి. రోడ్డుపై పడ్డ గోతులను పూడ్చిన సామాజికవేత్త జహంగీరును పలువురు అభినందించారు. ఆయన చేసిన మంచి పనిని కొనియాడుతున్నారు. అధికారులు పట్టించుకోకపోయినా ఓ సామాజిక వేత్త ముందుకు వచ్చి రోడ్డుపై పడ్డ గోతులు పూడ్చడం అభినందనీయం. మానవతా దృక్పథంతో ఆయన చేసిన ఈ పని అందరికీ ఎంతగానో మేలు చేకూరుస్తుంది..

### -ప్రజాసేవతోనే జన్మ ధన్యం ..



షేక్ అబ్దుల్ జహంగీర్ ప్రముఖ సామాజికవేత్త కౌకుంట్ల

ప్రజాసేవతోనే జన్మ ధన్యమవుతుంది.. మనిషి తన జీవితంలో ప్రజాసేవ చేయడానికి ప్రయత్నించాలి. అప్పుడే మనిషి జన్మకు సార్థకత చేకూరుతుంది. ఇలాంటి పనులు చేయడంలో నాకు ఎంతగానో సంతృప్తి లభిస్తుంది. అంతేగాని ఇందులో ఎటువంటి దురుద్దేశానికి తావులేదు. ఎవరైనా ఇబ్బందులకు గురవుతుంటే నేను చూడలేను. అందుకే రోడ్డుపై పడ్డ గోతులు పూడ్చాలని నిర్ణయించుకున్నాను. దీనికి అందరూ తమ వంతు సహకారం అందించారు. రోడ్డు గురించి ప్రజలు పడుతున్న సమస్యను వెలుగులోకి తెచ్చిన సూర్య దినపత్రికకు కృతజ్ఞతలు.

# రైతులకు వెంటనే 2 లక్షలు రుణమాఫీ -కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పర్ణికరెడ్డి





కోయిలకొండ మేజర్ న్యూస్: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది వెంటనే రైతులకు రెండు లక్షల రూపాయలను రుణమాఫీ చేసి రైతులను ఆదుకుంటుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పర్ణిక రెడ్డి తెలిపారు. మండలంలో ఉన్న నక్క వాణి కుంట తండా, వింజమూరు, రామన్నపల్లి తండా, సంగానోని పల్లి, ఎల్లారెడ్డిపల్లి, హనుమాన్ గడ్డ గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పర్యటించి, చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 6గ్యారెంటీ లసంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజలు ఆడపడుచును ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. అంతకుముందు తెలంగాణ ఉద్యమకారుడు లక్ష్మారెడ్డి తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విద్యాసాగర్ గౌడ్, వింజమూర్ ఎంపీటీసీ సుగుణమ్మ, మాజీ ఎంపిటిసి స్వరూప, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు నాయక్, నారాయణపేట కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు యాదయ్య, మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు గౌస్, రాము నాయక్, కొండారెడ్డి, మోహన్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, ఆశి రెడ్డి, నరేష్ గౌడ్, యాదయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు విక్రమ్ గౌడ్, అఖిల్ నాయక్, రైహి మాన్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ సభకు తరలిన వెళ్లిన ఇమాంపురం టిఆర్ఎస్ నాయకులు



అల్లంపూర్ మేజర్ న్యూస్: అల్లంపూర్ నియోజకవర్గ పరిధిలోని శాంతినగర్లో ఆదివారం రోజు కేసీఆర్ సభకు అలంపూర్ మున్సిపాలిటీలోని ఇమాంపురం నుండి మున్సిపల్ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు మంచి మంచి పథకాలు అమలు చేశారని రైతులు ప్రజలు కార్యకర్తలు కేసీఆర్ సభకు తరలి వెళ్లడం జరిగిందని వారు తెలిపారు. సీఎం కేసీఆర్ పేద ప్రజల కొరకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని మున్సిపల్ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి అన్నారు. పేద ప్రజల గుండెల్లో నిలిచిపోయిన కేసీఆర్ మరోసారి ముచ్చటగా మూడవసారి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అవుతాడని తెలిపారు. ఎమ్మెల్సీ చర్ల వెంకటరామిరెడ్డి టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు గెలుపు కొరకు టిఆర్ఎస్ కార్యకర్తలు ఒక సైనికునిలా ముందుండి గెలిపిస్తామని అన్నారు. రైతులకు రైతుబంధు రైతు బీమా దళితులకు దళిత బంధు ముస్లింలకు షాది ముబారక్ హిందువులకు కళ్యాణ లక్ష్మి వితంతువులకు వృద్ధులకు వికలాంగులకు పెన్షన్లు మొదలగు అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. బంగారు తెలంగాణ ఒక సీఎం కేసీఆర్ తోనే సాధ్యం అవుతుందని తెలంగాణ అభివృద్ధి చెందాలంటే కెసిఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని అన్నారు. గత పాలకుల మధ్య తెలంగాణ ఆగమాగం అయిందని 9 సంవత్సరాల లో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో ముందుకు తీసుకువెళ్లిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాసులు అయ్యన్న కోఆపరేటివ్ వైస్ చైర్మన్ మద్దిలేటి ఈదన్న వెంకటన్న రామకృష్ణ హర్షద్ తదితరులున్నారు.

## రోడ్డుపై గోతులు పుడిచిన సామాజికవేత్త

# సూర్య కథనానికి స్పందన







కౌకుంట్ల మేజర్ న్యూస్: పుట్టపల్లి కి వెళ్లే రహదారి లో రోడ్డు గుంతల మయంగా ఉంది. ఈ విషయం రైల్వే అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోక పోవడంతో కౌకుంట్ల మండలానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త షేక్ అబ్దుల్ జాంగిర్ ముందుకొచ్చి తన సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మతులు చేయడంతో గ్రామస్తులు ,ప్రయాణికులు ,జాంగిర్ కి అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరెన్నో చేయాలని కోరారు. ఈ విషయంపై నిన్నటి వార్త ప్రచురితమైన సూర్యలో వచ్చిన శీర్షిక

దారంతా తూట్లు- ప్రయాణికులకు పాట్లు అనే శీర్షికతో వచ్చిన కథనానికి స్పందించి, కౌకుంట్ల మండలానికి చెందిన ప్రముఖ సామాజికవేత్త జాంగిర్ ముందుకొచ్చి రోడ్డు మరమ్మతులు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మరియు పుట్టపల్లి గ్రామ ప్రజలు జాంగిర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రజా సేవతోనే జన్మ ధన్యం-సామాజిక వేత్త

ప్రతి ఒక్కరు ప్రజాల సేవ చేయడానికి ప్రయత్నం చేయాలి. ప్రజాసేవకు సమయాన్ని కేటాయించాలి తమ స్వార్థాన్ని వీడి, ప్రజా సేవలో ముందుండాలి. ప్రజా సేవతోనే జన్మ ధన్యం అవుతుందని ప్రముఖ సామాజికవేత షేక్ అబ్దుల్ జాంగిర్ తెలిపారు.

### ముదిరాజుల ఆత్మ సమ్మేళనం జయప్రదం చేయండి. కావాలి నరహరి ముదిరాజ్



ధన్వాడ మేజర్ న్యూస్ : ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనం నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంజన గార్డెన్ నందు ఈరోజు ఉదయం 11 గంటలకు ఉంటుంది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిప్పనప్ప కంకనూర్ ఎమ్మెల్సీ, మెట్టు సాయికుమార్, వాకిటి శ్రీహరి ముదిరాజ్, ఎంపీ వెంకటేష్ ముదిరాజ్ అడ్వకేట్ తదితరులు పాల్గొంటారు కావున ముదిరాజులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కావాలి నరహరి ముదిరాజ్ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేఘారెడ్డి ని గెలిపించండి

## ఇంటింటి ప్రచారం లో కాంగ్రెస్ నాయకురాలు అరుణ్ జ్యోతి



వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి పట్టణ మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ సతీమణి అరుణ్ జ్యోతి ఆదివారం వనపర్తి పట్టణంలోని 29వ వార్డులో కాంగ్రెస్ పార్టీ తరఫున ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తూడి మేఘారెడ్డి ని గెలిపించాలన్నారు. ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆమే అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు నేలకు నెలకు రూ:2,500 ల ఆర్థిక సాయం అందిస్తారని. అదేవిధంగా తెలంగాణలో ఎక్కడికి వెళ్లిన ఆర్టీసీ బస్సులో మహిళల కు ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు. ఆడబిడ్డ పెళ్లిళ్లకు లక్ష ,16 రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ఆమే ఇంటింటికి వివరించారు. కార్యక్రమంలో కోట్ల శిరీష, లత, లలిత, లక్ష్మి, భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ కు నిధులు లేక మూలన పడ్డది

-12 శాతం రిజర్వేషన్ పదేళ్లు గడిచిన దాని ఊసే లేదు
-కేసీఆర్ పదేళ్ల మోసాన్ని మైనార్టీలు గుర్తించాలి
-కిసాన్ కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి





కొత్తకోట మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి కేసీఆర్ ముస్లింలలో 12 శాతం రిజర్వేషన్ పదేళ్లు గడిచిన దాని ఊసే లేదని ,మైనార్టీల రుణాలకు దిక్కే లేదు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ కు నిధులు లేక మూలన పడ్డది తప్ప ఎవరికీ రుణాలు ఇచ్చేది లేదని కిసాన్ కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు యం ఎ. లతీఫ్, కె. సలీం ఖాన్ ఆధ్వర్యంలో మజీద్ ఏరియాలో 15వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6. మెనో పేస్ట్ పత్రాన్ని చూపిస్తూ ఇంటింటి తిరిగి ఎన్నికల ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంలో కిసాన్ కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూవక్ఫ్ బోర్డు ఫండ్ ను దుర్వినియోగం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం సిగ్గుచేటు. అసలు రాష్ట్రం ఏర్పడితే బతుకులు మారుతాయని ముస్లింలందరూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు ముస్లింల సంక్షేమానికి కేసీఆర్ చేసింది నూటికి నూరు శాతం సున్నా పదేళ్లుగా ఏమి చెయ్యకుండా చేతులు దులుపుకున్న కెసిఆర్ ఇప్పుడేదో చేస్తాడని నమ్మే పరిస్థితిలో మైనార్టీ సోదరులు లేరని అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం లో ముస్లింలకు ఒరగబెట్టడం ఏమీ లేదని మైనార్టీలకు ఉద్యోగలు కల్పిస్తామన్న వాగ్దానాలు ఏ వాగులో కలిసిందో తెలియదని అన్నారు. కెసిఆర్ వాగ్దానాలు కాగితాలకే పరిమితమైందని ముస్లింల బతుకులు ఏమాత్రం మారలేదని,వెనకుండి బీఆర్ఎస్ ను బిజెపి నడిపిస్తుందని కాంగ్రెస్ పార్టీ మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్, ఫీజు రీయింబర్స్మెంట్, చేస్తూ, ఇప్పుడు కూడా మైనార్టీలకు కాంగ్రెస్ ఇచ్చిన డిక్లరేషన్ ను ముస్లింలకు వివరించడంతో పాటు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన దేవరకద్ర నియోజకవర్గం అభ్యర్థి జిఎంఆర్ ని గెలిపించాలని ఆయన అన్నారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎండి సుల్తాన్ , సయ్యద్ లాల్, పి మోహన్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఎండి ముజీబ్, ఎండి. తయ్యబ్, పి. దామోదర్ రెడ్డి, మహబూబ్ అలీ, మతిన్, ఏజాస్, ఖయ్యూం, అంజాత్, సయ్యద్ షర్బుద్దీన్, అజీమ్, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే బిఆర్ఎస్ లక్ష్యం





కొత్తకోట మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బి ఆర్ఎస్ పనిచేస్తుందని ఉమ్మడి జిల్లా సి డి సి చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డిఅన్నారు.ఆదివారం కొత్తకోట మున్సిపల్ పదో వార్డ్ కౌన్సిలర్ తిరుపతయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు తిరిగి దేవరకద్ర ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఉమ్మడి జిల్లా సి డి సి చైర్మన్ బీసం చెన్నకేశవరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ అధికారం కోసం అడ్డదారును ఎంచుకునే కాంగ్రెస్ కు తెలంగాణలో చోటు లేదని అన్నారు. నవంబర్ 30న మీరందరూ కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆల వెంకటేశ్వర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కు కా నుకగా అందించాలని కొత్తకోట మున్సిపాలిటీ 10 వార్డ్ ప్రజల కోరారు. ఈ కార్యక్రమంలో పదో వార్డ్ కౌన్సిలర్ తిరుపతయ్య , మదనపూర్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ లాయర్ యాదగిరి , బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు,గిరి , రంగ , ఖదీర్ , రాచాల గౌడ్ , రవీందర్ రెడ్డి , అంజి , సురేందర్ రెడ్డి , యువత వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఎన్నికలలో గెలుపు లక్ష్యంగా మండల కేంద్రంలో విస్తృతస్థాయి సమావేశం

## బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్





రేవల్లి మేజర్ న్యూస్ : ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు లక్ష్యాలు నిర్దేశించుకోవాలని మండల కేంద్రం జెడ్పిటిసి ఇంట్లో ఏర్పాటు చేసిన సమావేశంలో టిఆర్ఎస్ జిల్లా నాయకుడు గట్టు యాదవ్ పేర్కొన్నాడు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో సుమారు 40 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీని కాపాడుకుంటూ వస్తున్న డాక్టర్ చిన్నారెడ్డి నీ కాదని కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఇతర నాయకులను కూడా కాదని, ఇతర పార్టీలో ఉన్న నాయకులను డబ్బులతో టికెట్ కొన్న మెగా రెడ్డికి బీఫామ్ ఇవ్వడం ఎంతవరకు సమంజసం అన్నారు, ఒక నిరక్షరాశినీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెట్టడం ఎంతవరకు సమంజసం అని అతనికి 30వ తారీకు మూడో తారీకు కూడా తేడా తెలియని అజ్ఞాని అన్నారు. ఎంతో విజ్ఞుడు మేధావి తెలంగాణ మలిదశ పోరాట యోధుడు అయిన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సహాయంతో ఎంపీటీసీగా గెలిచి ఇప్పుడు ఆయనపైనే ఎమ్మెల్యేగా పోటీ చేయడం ఏమిటని ప్రశ్నించారు. 2014 ఎన్నికలలో ఓడిపోయినప్పటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ నమకంతో రాష్ట్ర ప్రణాళిక సంఘం అధ్యక్షుడిగా ఎన్నో మంచి పనులు చేశాడని ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, 2019 ఎన్నికల్లో చిన్నారెడ్డి పై 50 వేల ఓట్ల మెజారిటీతో ఎమ్మెల్యేగా విజయం సాధించి, వ్యవసాయ శాఖ మంత్రిగా పదవి పొంది రాష్ట్రంలో నామమత్రంగా ఉన్నటువంటి పదవికి ఎంతో వన్నెతెచ్చారని రైతుల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని చెప్పారు, నియోజకవర్గం లో అన్ని రకాల ఎత్తిపోతల పనుల కాలువల నిర్మాణం ద్వారా జిల్లా మొత్తం సుమారు 70 వేల ఎకరాలు సస్యశ్యామలం చేయించాడని చెప్పారు. దేశంలోనే హర్యాన రాష్ట్రం తర్వాత వ్యవసాయ అభివృద్ధిలో మన రాష్ట్రం ను నిలిపాడని చెప్పారు. వనపర్తి లో విద్యాభివృద్ధి కూడా ఎంతో కృషి చేశాడని, ప్రభుత్వ మెడికల్ కాలేజీ మంజూరు చేయించాడని, వనపర్తి లో రోడ్ల విస్తరణ చేయించడం జరిగింది అన్నారు, ఓటుకు నోటు కేసులో దొరికిపోయిన రేవంత్ రెడ్డి అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ధరణి పోర్టర్ రద్దు చస్తామని అనడం ఎంతవరకు సమంజసమా అన్నారు , రైతులు ధరణి తీసివేస్తే ఎప్పటిలాగే పటేల్ , పట్వారి వద్దకు వెళ్లాలా అని ప్రశ్నించారు పాతవారిని కాలనీ కొత్తవారికి టికెట్లు అమ్ముకున్న కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఏ ఏ విధంగా ఓట్లు వేయమని అడుగుతారు అని ఎద్దేవా చేశారు,ఒక విద్యావంతునికి, గుత్తేదారుకు మధ్య జరిగే ఈ ఎన్నికలలో ప్రజలు ఆలోచించి అభివృద్ధి చేసే విద్యావంతున్ని గెలిపించాలని కోరారు, ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్ తో పాటు ఎంపీపీ సేనాపతి జడ్పిటిసి భీమయ్య పార్టీ నాయకులు నాగం సురేందర్ రెడ్డి మాజీ ఎంపీపీ జానకామిరెడ్డి ఉమ్మడి జిల్లా సింగిల్ విండో చైర్మన్ రఘు యాదవ్ శివరామిరెడ్డి కాజా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అంబా భవాని దేవాలయంలో సహస్రార్చన జయంతి ఉత్సవాలు



ధన్వాడ మేజర్ న్యూస్ : ధన్వాడ మండల కేంద్రంలోని శ్రీసోమవంశీయ సహస్త్రార్జున క్షత్రీయ సమాజ్ శ్రీ అంబా భవాని మందిర్ శ్రీ రాజరాజేశ్వర సహస్త్రార్జున జయంతి మహెూత్సవం సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించడం జరిగింది ఎస్ ఎస్ కే సమాజ్ ధన్వాడ భక్తులు సమాజ భక్తులు అధికసంఖ్యలో హాజరైనారు ఆలయ నిర్వాహకులు అధ్యక్షులు శ్రీ టి. ప్రభాకరరావు బి.నారాయణరావు, నాగరాజ్ తధితరులు పూజలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బి ఆర్ఎస్ పార్టీలో చేరిక

## మేమంతా ఎస్సార్ రెడ్డి సైనికులం మాల సంజీవ



ధన్వాడ మేజర్ న్యూస్ : ధన్వాడ మండలం గో టూర్ గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ నుండి 30 మంది ఎంపీటీసీ కొండమ్మ బాలరాజు ఆధ్వర్యంలో .... నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ప్రతి ఒక్కరికి అండగా ఉంటా మీ కొరకు పని చేస్తా మీ గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం అని భరోసా ఇచ్చారు పార్టీలో చేరిన వారు కొండమ్మ బాలరాజ్ మాల సంజీవ బోడి భాస్కర్, మబ్బు బుచ్చయ్య, పొట్టి నిలయ , మబ్బు రాఘవేందర్, . బోడి రమేష్, ముసలోళ్ల బాలరాజ్ , సిద్ధిరగు రఘు,. బ్యాగరి కొండయ్య, పి వెంకట రాములు, పి ఆశన్న, బొల్లారం రాజశేఖర్, బోడి రాజు, చాపల రాము, పట్నం ఆంజనేయులు, నడ్డి అంజనేయులు, కుంటోళ్ల అంజి , యాదయ్య, కే. శ్రీనివాసులు తదితరులు కాంగ్రెస్ పార్టీ నుండి బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి పార్టీలో చేరిన వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.. ఇట్టి కార్యక్రమంలో ధన్వాడ బి ఆర్ఎస్ పార్టీ మండల ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి గారు . సీనియర్ నాయకులు రాజ వర్ధన్ రెడ్డి ఎంపీటీసీ కొండమ్మ బాలరాజు గౌని శ్రీనివాస్ ముదిరాజ్ మాజీ ఎంపీటీసీ మాల సంజు తదితరులు పాల్గొన్నారు.

# బీఆరెస్ పార్టీ వదిలి కాంగ్రెస్ పార్టీలోకి 100 మంది నవాబ్ పేట యువకులు



నవాబ్ పేట మేజర్ న్యూస్ : నవాబ్ పేట మండల కేంద్రంలోని 100 మంది యువకులు కాంగ్రెస్ సంక్షేమ పథకాలు (మేనిఫెస్టో) మరియు జనంపల్లి అనిరుధ్ రెడ్డీ, దుష్యంత్ రెడ్డి నాయకత్వం నచ్చి , యువకుల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని బీఆరెస్ పార్టీని వదిలి జనంపల్లి దుష్యంత్ రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా దుష్యంత్ రెడ్డీ మాట్లాడుతు ప్రభుత్వ రాయితీలు పొందిన ప్రైవేట్ కంపెనీలో తెలంగాణ యువతకు 75% శాతం ఉపాధి కల్పన కాంగ్రెస్ పార్టీ హామీఇస్తుందని గుర్తుకు చేశారు.

# ఆ హామీల ఏమయ్యాయి ముఖ్యమంత్రి ?

## -అలంపూర్ ప్రజలను మరోసారి మోసం చేసేందుకా!! -సీఎం ప్రసంగం తత్తరపాటు తప్పుల తడక



అలంపూర్ /మానవపాడు మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ శాంతినగర్ ఎన్నికల బహిరంగ సభలో ప్రసంగించిన తీరు చూస్తుంటే అలంపూర్ లో గాని తెలంగాణ రాష్ట్రంలో గాని బీఆర్ఎస్ పార్టీ ఓటమిని అంగీకరించినట్లు స్పష్టంగా కనిపిస్తోందని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంపత్ కుమార్ అన్నారు.ఆదివారం శాంతినగర్ తన కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.ప్రసంగం అంత సప్పగా పాత సోదిని గుర్తు చేసి ఆర్డీఎస్ మీద పాదయాత్ర చేశానని మభ్యపెట్టి మళ్ళీ ఒకసారి మాయ చేయడానికి ప్రయత్నం చేసిండు అని ఎద్దేవాచేశారు.పాత సోది తప్ప ఒక్కటి కూడా కొత్త హామీ గాని ఇంతకీ ముందు ఆయన ఇచ్చిన హామీల అమలు గురించి గాని ప్రస్తావన లేకపోవడం దురదృష్టం దుర్మార్గమన్నారు.అలంపూర్ ప్రజలను మోసం చేసిండు మరోసారి దగా చేసిండు ఈ బహిరంగ సభ ద్వారా అని ప్రజలు భావిస్తున్నట్లు తెలిపారు.సీఎం మాట్లాడిన ప్రసంగంలో తత్తరపాటు, తప్పుల తడక అని అన్నారు.ఎమ్మెల్సీ పేరే చెప్పడానికి రాలేదని అలంపూర్ ప్రాంతంలో దశాబ్దాలుగా ఉన్నటువంటి సమస్యల ప్రస్తావనే లేకపోయా అని రెండు పర్యాయాలు ప్రజలు ఏ అంశాలను అయితే నమ్మి విశ్వసించి ప్రజలు ఓట్లు వేసి అధికారం ఇచ్చారో వాటిని ప్రస్తావించలేదని అలంపూర్ ప్రజల హృదయాలను గాని వారి మనుసుని గాని తాకదానికి ఏ మాత్రం కూడా ముఖ్యమంత్రి ప్రయత్నించలేదని అన్నారు.ముఖ్యమంత్రి కి ఇంటెలిజెన్స్ రిపోర్ట్ స్పష్టంగా ఉండడం కారణంగా ఆ రకంగా మాట్లాడినట్టు భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఎన్నికలు అయిపోయిన తర్వాత ఇక్కడున్న అన్ని సమస్యలు పరిష్కారిస్తా అనడం హాస్పదమని అన్నారు.సీఎం కేసీఆర్ ..కుర్చీ వేసుకుని ఆర్డీఎస్ సమస్య పరిష్కారిస్తా అన్న సమస్య ఏమైందని ప్రశ్నించారు.గత ఎన్నికల్లో లబ్ది కోసం తుమ్మిళ ను ప్రారంభించి రైతులను మాయ మాటలతో మోసం చేసి మూడు రిజర్వాయర్ల ఊసెత్తకుండా ఐదు సంవత్సరాలు రైతులను అవస్థలు పాలు చేసి ఈ ప్రాంత రైతులను మోసం చేశారని మండిపడ్డారు.సీఎం ఇచ్చిన జీవో లో రెండవ దశలో మల్లమ్మ కుంట,వల్లూరు, జూలేకల్ ఉందని మరి ఇంతవరకు పనులు ప్రారంభం కాలేదని అన్నారు.సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్,సెక్రెటరేట్లు,ప్రగతి భవన్ రూ. 500 వందల, వెయ్యి కోట్లతో కట్టడానికి 6 నెలల సమయం పడితే రూ. 20 కోట్లతో కట్టే వంద పడకల హాస్పిటల్ మాత్రం ఐదేళ్ల కాలం పట్టిందని మండిపడ్డారు.గత ఎన్నికల లబ్దికోసం ఎలాగైతే తుమ్మిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ ఎలా తొందర పాటుగా ప్రారంభించి ఓట్లను దండుకున్నారో ఇప్పుడు కూడా వంద పడకల హాస్పిటల్ ఒపెన్ చేసారని అన్నారు.డాక్టర్లు లేరు,మందులు లేవు..నర్సులు లేరు హాస్పిటల్ కి తాళం వేసుకుని వెళ్లారు ఇప్పుడు హాస్పిటల్ ప్రాంగణంలో ఎమ్మెల్సీ పక్కన ఉండే కొందరు మద్యం సిండికేట్ల అడ్డగోలు మద్యం అమ్మకాలు జరిపి అరాచక శక్తులకు మద్యం బాబులకు అడ్డాగా హాస్పిటల్ మారిందని అన్నారు.ఈ ప్రాంత ప్రజల వైద్యానికి ఏ మాత్రం పనికి వస్తలేదని అన్నారు.ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి ఇప్పుడు గొప్పగా వంద పడకల హాస్పిటల్ ఓపెన్ చేసుకున్నాం అనడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు.తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ ను దేవత అన్నావు గుర్తు లేదా ముఖ్యమంత్రి అన్నారు.

# గోవిందా..కురుమూర్తి వాసా గోవిందా

## -వైభవంగా ఉద్దాల మహోత్సవం -వేలాదిగా తరలివచ్చిన భక్తజనం -దాసంగాలతో స్వామివారికి నైవేద్యం -రాజకీయ నాయకుల తీరుపై భక్తుల అసహనం



చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ : పల్లె ప్రజల ఆరాధ్య దైవం పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన ఉద్దాల మహోత్సవం వేలాదిగా తరలివచ్చిన భక్తుల గోవింద నామస్మరణతో వైభవంగా జరిగింది. మండలంలోని చిన్న వడ్డెమాన్ గ్రామంలో ఉద్దాల కర్మాగారం లో వారం రోజులపాటు నియమనిష్టలతో దళితులు స్వామివారి పాదుకలను తయారు చేశారు. స్వామివారి పాదుకలను దర్శించుకునేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాదిగా భక్తులు ఉద్దాల కర్మాగారానికి తరలివచ్చారు. పల్లమర్రి గ్రామంలో మేదరులు తయారుచేసిన చాటను బి ఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జి మధుసూదన్ రెడ్డి లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ అందంగా అలంకరించిన ట్రాక్టర్ పై చాట నుంచి బ్యాండ్ మేళాలతో ఊరేగింపుగా లాల్ కోట, నెల్లికొండి, పెద్ద వడ్డెమాన్ గ్రామాల మీదుగా చిన్న వడ్డేమాన్ లోని ఉద్దాల కర్మాగారంకు తీసుకొచ్చారు. చాటను ఉద్దాల కర్మాగారంలోకిచర్మకారులు తీసుకొచ్చారు. అక్కడ స్వామివారి పాదుకలను చాటలో ఉంచి కర్మాగారం ముందు ఉన్న కట్ట పైకి తీసుకొచ్చారు. స్వామి వారి పాదుకులకు సాంప్రదాయ ప్రకారం నెల్లివంశీయులు తొలి పూజలు నిర్వహించిన అనంతరం జడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జిఎంఆర్ లతోపాటు ఎంపీపీ హర్షవర్ధన్ రెడ్డి, జడ్పిటిసి వట్టెం రాజేశ్వరి రాము, ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి, తహసిల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్ ప్రతాప్ రెడ్డి , సర్పంచ్ ప్రభాకర్ ఎంపీటీసీ స్వప్న శివకుమార్ లు పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి స్వామి వారి పాదుకలను వేలాదిగా తరలివచ్చిన భక్తుల నడుమ సమీపంలోని ఊక చెట్టు వాగు లోకి తీసుకెళ్లారు. అక్కడ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామివారి పాదుకులకు పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి ఉద్దాలను భక్తులపై నుంచి తీసుకెళ్లారు. సుమారు గంటపాటు వాగులోని స్వామి వారి పాదుకులను ఉంచడంతో అక్కడ చిన్నపాటి తిరునాళ్లు గా తలపిస్తుంది. అక్కడి నుంచి స్వామివారి పాదుకలను మోచేతులు ఆధారంగా చిల్లబాట వెంట తిరుమలపూర్ గ్రామానికి చేరుకోగానే అక్కడ వందలాదిగా భక్తులు స్వాగతం పలికారు. గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారి పాదుకులకు పూజ నిర్వహించిన అనంతరం దేవస్థానం వారు ఏర్పాటు చేసిన అందంగా అలంకరించిన ట్రాక్టర్ పై స్వామివారి పాదుకలను ఉంచి వేలాది భక్తుల గోవింద నామస్మరణ నడుమ జాతర సమీపంలోకి రాగానే శిగ సత్తుల పూనకాల తో భక్తులు రాగా వారిని అదుపు చేసేందుకు పోలీసులు ఇబ్బంది పడ్డారు. అక్కడి నుంచి కొండ దిగివగల జాతర మైదానానికి స్వామివారి పాదుకలు



రాగానే కురుమతి గిరులు భక్తులగోవింద నామస్మరణతో పులకరించాయి. స్వామివారి పాదుకలను ఉంచిన ట్రాక్టర్ మూడుమార్లు ప్రదక్షిణలు నిర్వహించిన అనంతరం స్వామి వారి ఉద్దాలకు దేవస్థాన అధికారులు పూజ నిర్వహించిన అనంతరం కొండపై గల ఉ ద్దాల మండపానికి చేరుస్తారు. అక్కడ దళితులే పూజారులు, ఉద్దాల మండపానికి చేరిన స్వామివారి పాదుకలను భక్తులు దర్శించుకుని పునీతులయ్యారు. ఉ ద్దాల మహోత్సవంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.దాసంగాలతో స్వామికి మొక్కులుశ్రీ కురుమూర్తి స్వామి జాతరకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తజనం, స్వామివారికి మొక్కుల రూపేనా కొత్త మట్టి కుండలో పచ్చిపులుసు, పరమాన్నంతో స్వామివారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులు స్వామివారి పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు జిల్లా నలుమూలల నుంచే కాకుండా తెలుగు రాష్ట్రాలు కర్ణాటక మహారాష్ట్ర నుంచి లక్షలాదిగా భక్తులు తరలిరావడంతో కురుమూర్తి కొండ భక్తులతో కిక్కిరిసింది స్వామివారిని దర్శించుకునేందుకు గంటల తరబడి క్యూలైన్లలో భక్తులు నిల్చుని స్వామివారిని దర్శించుకున్నారు. పల్లె ప్రాంతాల నుంచి భక్తులు ట్రాక్టర్లు ఆటో ద్విచక్ర వాహనాలు ఎడ్లబండ్లపై శ్రీ కురుమూర్తి జాతరకు తరలివచ్చారు. రాత్రికి స్వామి వారు హనుమద్వాహన సేవ, గరుడ వాహనంపై మాడవీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.రాజకీయ నాయకుల తీరుపై భక్తుల అసహనంస్వామి వారి ఉద్దాల మహోత్సవంలో రాజకీయ నాయకుల తీరుపై భక్తులు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. పల్లమర్రి నుంచి చాట ఉద్దాల కర్మగారం కు వచ్చే క్రమంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులు తమ అనుచరులతో పోటాపోటీగా నినాదాలు చేస్తూ ఉద్దాల కర్మగారానికి రావడంతో ఆధ్యాత్మిక కార్యక్రమంలో రాజకీయ నాయకుల తీరుపై భక్తులు అసహనాని వ్యక్తం చేశారు. స్వామివారి ఉద్దాల పూజా కార్యక్రమంలో నాయకుల మధ్య తోపులాటల కారణంగా స్వామివారి పాదుకలను దర్శించుకోలేకపోతున్నామని మహిళా భక్తులు వాపోతున్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమంలో రాజకీయ నేతలు హుందాగా వ్యవహరించాలని భక్తులు కోరుతున్నారు.

# కేసీఆర్ నీచ పాలనకు చమర గీతం పాడాలి

జాతీయ ఉపాధ్యక్షురాలు డికే అరుణ



మక్తల్, రూరల్ మేజర్ న్యూస్: మక్తల్ పట్టణ కేంద్రంలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి మాది రెడ్డి జలంధర్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మక్తల్ పట్టణ కేంద్రంలో రోడ్ షో కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ ఉపాధ్యక్షురాలు డి కె అరుణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య పట్టణ నాయకులు పాల్గొన్నారు.అనంతరం డీకే అరుణ మాట్లాడుతూ... తెలంగాణ చేసే నిచ రాక్షస పాలన గురించి రైతులకు జరుగుతున్న అన్యాయం గురించి ప్రజలకు వివరిస్తూ, పేద ప్రజలకు న్యాయం చేయాలనే ఉద్దేశంలో సకల జనుల సౌభాగ్య తెలంగాణ పేరుతో పేదలకు ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా భారతీయ జనతా పార్టీ మెనిఫెస్టో తయారు చేసి మన ముందుకు తీసుకొని వచ్చింది అని నిరుద్యోగులకు,రైతులకు, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే కచ్చితంగా బీజేపీ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో జలంధర్ రెడ్డిని గెలిపించాలని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు,అభిమానులు నాయకులు,జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉద్యోగ, యువతతో కలసి మార్నింగ్ వాకింగ్ చేసిన మేఘారెడ్డి.



వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :వనపర్తి నియోజకవర్గంలో ని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఆదివారం వనపర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తూడి మేఘారెడ్డి ఉద్యోగ, యువతతో కలసి మార్నింగ్ వాకింగ్ చేశారు. పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో మేఘారెడ్డి నడుచుకుంటూ పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులతో చర్చించారు.ప్రస్తుతం నిర్వహిస్తున్న ఎలక్షన్ ల్లో ప్రజానాడి ఏ విధంగా ఉందో అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా అక్కడే కరాటే చేస్తున్న విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం సమీపంలోని హొటల్ లో టీ తాగుతూ మాట్లాడారు.కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలే అధికారంలోకి తీసుకువస్తయ్

కాంగ్రెస్ పార్టీ నాయకులు దుష్యంత్ రెడ్డి



రాజాపూర్, మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలే తెలంగాణలో అ ది, కా ం ం లో కి తీసుకువస్తాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు దుష్యంత్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్ అన్నారు.ఆదివారం రాజాపూర్ మండలంలోని కుచ్చర్కల్, చెన్నవెల్లి, తిరుమలాపూర్, దొండ్లపల్లి, చొక్కంపేట గ్రామాలలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జడ్చర్ల నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో సైతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని వారు అన్నారు.ప్రచారంలో భాగంగా ఏ గ్రామానికి వెళ్లినా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు.స్థానికుడైన జనంపల్లి అనిరుధ్ రెడ్డిని గెలిపిస్తే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని, ప్రతి ఒక్కరు చేతి గుర్తుకి ఓటు వేసి అనిరుధ్ రెడ్డిని గెలిపించాలని పేర్కొన్నారు. ప్రమాదంలో గాయపడి తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న కుచ్చర్కల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాపురి కృష్ణయ్య గౌడ్ ను దుశాంత్ రెడ్డి, కత్తెర కృష్ణయ్య యాదవ్ పరామర్శించారు.కార్యక్రమంలో రాజాపూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు పాలమూరుకు ఈటెల రాజేందర్ రాక

మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ పాలమూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఏపీ మిథున్ రెడ్డి ప్రచారానికి మద్దతుగా నేడు పాలమూరు నియోజకవర్గంలో నిర్వహించే ప్రచారంలో ఈటెల రాజేందర్ పాల్గొంటారని జిల్లా బీజేపీ నాయకులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.హన్వాడ మండలకేంద్రంలో నిర్వహించే కార్యక్రమం, జిల్లా కేంద్రంలోని గడియారం చౌరస్తాలో కార్నర్ మీటింగ్లో పాల్గొంటారని తెలిపారు.

# ఉక్కు మహిళ ఇందిరా గాంధీ

-వనపర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేఘారెడ్డి

- ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు



వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్: భారత దేశ మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ ఉక్కు మనిషి అని వనపర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేఘారెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి పట్టణంలోని నంది హిల్స్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ముందు గా ఇందిరా గాంధీ చిత్ర పడటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ నిరుపేదల, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిందన్నారు.కార్యక్రమంలో కౌన్సిలర్ వెంకటేష్ పోలికే పహాడ్ మాజీ సర్పంచ్ సత్య శీలా రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రి గెలుపు కోసం తనయుని ప్రచారం



కల్వకుర్తి మేజర్ న్యూస్ : కల్వకుర్తి ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి రాజకీయాల్లోకి వచ్చాడని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థి తనయుడు కృష్ణ వంశీధర్ రెడ్డి, అభ్యర్థి సతీమణి కసిరెడ్డి మాధవి రెడ్డి ప్రజలను కోరారు. ఆదివారం నియోజవర్గ పరిధిలోని తలకొండపల్లి మండలం వెంకట్రావుపేట్ గ్రామంలో నారాయణ రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు ప్రజలకు వివరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేయబోనున్న అభివృద్ధి పథకాలు ప్రజలకు మేలు చేసే విదంగా ఉన్నాయన్నారు, కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రజలకు సేవ చేయడం కోసమే మీ నియోజకవర్గాన్ని ఎంచుకున్నారని పేర్కొన్నారు, ఎల్లపుడు అందుబాటులో ఉండి ఏ ఆపద వచ్చినా, ఏ కష్టం వచ్చినా పిలిస్తే నాయకుడు కసిరెడ్డి నారాయణరెడ్డి అని కసిరెడ్డి కృష్ణ వంశీధర్ రెడ్డి,మాధవి రెడ్డి అన్నారు, ఏ కులానికి,ఏ మతాన్నీ కూడా తక్కువ చేయకుండా అన్ని మతాలు కులాల వారిని కలుపుకుని పోయే ఏకైక కుటుంభం నారాయణ రెడ్డిదని వారు అన్నారు, కల్వకుర్తిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కూచుకుల్లా సరితమ్మ గడప గడపకు ప్రచారం



తాడూరు, మేజర్ న్యూస్:- తాడూర్ మండలం పాపగల్ గ్రామంలో నాగర్ కర్నూల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కూచుకుల్లా రాజేష్ రెడ్డి సతీమణి డాక్టర్ సరితమ్మ ఆదివారం గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలో కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు ఆమె కు ఘనస్వాగతం పలికారు అనంతరం గ్రామంలో ప్రతి గడపకు తిరుగుతూ ప్రజల దగ్గరికి వెళ్లి వారి సమస్యల గురించి తెలుసుకున్నారు అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాల గురించి వివరించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలం నాయకులు, మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో జోరు అందుకున్న బిఆర్ఎస్

నిరంజన్ రెడ్డి గెలుపే లక్ష్యం పెద్దమందడి మండల నాయకులు



పెద్దమందడి మేజర్ న్యూస్ : పెద్దమందడి మండలం మండల కేంద్రంతోపాటు దొడగుంటపల్లి అల్వాల అమ్మపల్లి వీరాయిపల్లి పామిరెడ్డి పల్లి జంగమయ్యపల్లి మనగిల్ల జగత్ పల్లి మదిగట్ల మోజర్ల వెల్టూరు చిలకటోని పల్లి గట్ల ఖానాపూర్ చీకటి చెట్టు తండా ముందరి తండా అంకాయపల్లి తండా గ్రామాలలో బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రచారాలు కొనసాగుతున్నాయి. జగత్ పల్లి గ్రామంలో మసీదులో వనపర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గెలవాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అమ్మపల్లి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సీనియర్ నాయకులు విట్ట శ్రీనివాస్ రెడ్డి గ్రామ అధ్యక్షుడు బందెన ఆధ్వర్యంలో ఇంటింటికి కెళ్ళి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చేసిన అభివృద్ధి కార్యక్రమాలను తెలుపుతూ మళ్లీ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడితే రాబోయే రోజులలో తెలంగాణ రాష్ట్రంలో చేసే అభివృద్ధిని తెలుపుతూ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



రేవల్లి మేజర్ న్యూస్ : మండలంలోని నాగపూర్ గ్రామంలో ఉన్న కస్తూర్బా గాంధీ స్కూల్ లో గల విద్యార్థులకు ఆదివారం రోజు భారత మాజీ ప్రధాని భారతరత్న ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా రేవల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వాడల పర్వతాలు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు విద్యార్థులకు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు రాములు, సురేష్ యాదవ్, సుధాకర్ యాదవ్ ,రాజయ్య లక్ష్మయ్య, ప్రతాపరెడ్డి ,మధుకర్ రెడ్డి, కేశవులు ,శ్రీశైలం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ముంబరంగా కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమం



శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ : శ్రీరంగపూర్ మండలం వెంకటాపూర్ గ్రామంలో ఈరోజు వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తూడి మేఘారెడ్డి ఇంటింటా ప్రచారాన్ని వార్డు ప్రజలతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారెంటీ స్కీముల గురించి కాలనీవాసులకు వివరిస్తూ హస్తం గుర్తును గుర్తు పెట్టుకుని చేయి గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేయగలరని కోరుతూ ఇంటింటి ప్రచారంలో బాగంగా 2వ రోజు విజయవంతంగా ప్రచారం చేయడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న కార్యకర్తలు ప్రవీణ్ కుమార్, అశోక్, శంకర్, వెంకటయ్య, కుమ్మరి అబ్దుల్లా, అర్జున్, సాకలి శివ, నన్నూరి వెంకటయ్య, నరేష్, సురేష్, సాకలి శివ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రిస్టియన్లందరు నిరంజన్ రెడ్డి ని ఆశీర్వదించాలి

- టౌన్ చర్చిలో ప్రత్యేక ప్రార్ధన లు చేసిన మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి.



వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ : క్రిస్టియన్లందరు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి మద్దతుగా మరోసారి ఆశీర్వదించి భారీ మెజారిటీని అందించాలని మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి కోరారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని కల్వరి టౌన్ చర్చి లో ఆమె ప్రత్యేక పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ కౌన్సిలర్ నందిమల్ల భువనేశ్వరి, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శులు పరంజ్యోతి, ఆవుల రమేష్, చర్చి పాస్టర్ స్టీవెన్ ప్రకాష్, చర్చి సంఘం సెక్రెటరీ గంధం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన ఐఏఎస్ అధికారి సంజయ్ కుమార్ మిశ్రా



రాజాపూర్, మేజర్ న్యూస్ : కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా రాష్ట్ర శాసనసభ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులుగా నియమితులైన సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ కుమార్ మిశ్రా ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా రాజాపూర్ మండలంలోని 110,111, 112 పోలింగ్ కేంద్రాలను సందర్శించి సదరు పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలను పరిశీలించారు. అంతేకాక రాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని మోడల్ పోలింగ్ కేంద్రాన్ని కూడా పరిశీలించారు.సీనియర్ ఐఏఎస్ అధికారి సంజయ్ కుమార్ మిశ్రా వెంట పలువురు అధికారులు తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరిక



కోస్గి, మేజర్ న్యూస్: మద్దూర్ , కోస్గి మండలాల నుండి భారీ ఎత్తున బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి రేవంత్ రెడ్డి సోదరులు తిరుపతి రెడ్డి సమక్షంలో చేరారు. ఆదివారం ఈ రెండు మండలాలు పర్యటించిన ఏ తిరుపతి రెడ్డి ఆయా మండలాల నుండి చేరిన కార్యకర్తలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మద్దూర్ మండలం దోరేపల్లి గ్రామంలో 60 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది .మద్దూర్ మండలం దంగంపూర్ గ్రామం నుండి 50 మంది యువకులు బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.కోస్గి మున్సిపల్ లోని బహ్రపేట నుండి 70 మంది యువకులు బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

## 11వ వార్డ్‌లో బీఆర్ఏస్ నుండి కాంగ్రెస్ లో చేరిక



కోస్గి, మేజర్ న్యూస్: కోస్గి మున్సిపాలిటీ లోని 11వ వార్డు బాహర్ పెట్ లో మాజీ వైస్ యంపిపి దోమ రాజేశ్వర్, యువ నాయకులు దోమ రమేష్,యండి ఫెరోజ్,వేపూర్ వెంకట్ రాములు,కెనం మహేష్ ఆధ్వర్యం లో తిరుపతి రెడ్డి సమక్షం లో సుమారు 100 మంది బిఅర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి సాధారణంగా ఆహ్వానిస్తూ రేవంత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని ఈ సందర్భంగ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పీ.ఏ.సి.యస్ చైర్మన్ భీం రెడ్డి,బెజ్జు రాములు, ,వార్ల విజయ్ కుమార్, రఘువర్ధన్ రెడ్డి,అన్న కిష్టప్ప, మాసుల నర్సిములు,వెంకట్ స్వామి,డి.కే.నాగేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శాంతినగర్‌లో సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచారం

**- ఇందిరమ్మ రాజ్యామా?.. తోకమట్టనా..? కెసిఆర్ - వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేరుస్తాం**



అలంపూర్/ రాజోలి, మేజర్ న్యూస్ : ఉన్న తెలంగాణను ఊడగొట్టింది కాంగ్రెస్ అని%ా% బలవంతంగా తీసుకెళ్లి ఆంధ్రలో కలిపి ఇబ్బంది పెట్టారని కేసీఆర్ అన్నారు. తెలంగాణ ఇవ్వకుండా బిఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్ చీల్చే కుట్ర చేసిందని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లాలోని శాంతినగర్ లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సిఎ కేసీఆర్ పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యం తెస్తామని కాంగ్రెస్ పార్టీ నేతలంటున్నారని, అప్పుడు ఆకలి బతుకులు తప్ప ఇంకేం లేవన్నారు సీఎం కేసీఆర్. కాంగ్రెస్ నేతలు చేసిన అన్యాయాలను సరిదిద్దుకొస్తున్నామని వివరించారు. పాలమూరులో కరవు రాకుండా చూసే బాధ్యత తనది అని చెప్పారు. కేంద్రం మెడలు వంచైనా సరే వాల్మీకి బోయలకు న్యాయం చేస్తామన్నారు. వాల్మీకి బోయలను బీసీల్లో కలిపింది కాంగ్రెస్ పార్టీయేనని విమర్శించారు కేసీఆర్. ఈసారి అధికారంలోకి వచ్చాక వాల్మీకి కులాన్ని ఎస్టీ జాబితాలో చేరుస్తామని హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో ఫ్యాక్షనిస్టులు, గూండాలు గెలవకూడదని, ఒకరినొకరు చంపుకునే సంస్కృతి ఉండకూడదన్నారు కేసీఆర్.

### అభ్యర్థి మారినా విజయం మాత్రం బీఆర్ఎస్ దే

సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహాంని కాదని, విజయుడుని ఈసారి అలంపూర్ అభ్యర్థిగా ప్రకటించింది బీఆర్ఎస్. అభ్యర్థి మారినా విజయం మాత్రం బీఆర్ఎస్ దే కావాలని ఆ పార్టీ నేతలు అలంపూర్ లో విస్తృతంగా ప్రచారం చేపట్టారు. విజయుడుని భారీ మెజార్టీతో గెలిపించాలని సీఎం కేసీఆర్ అలంపూర్ వాసులకు పిలుపునిచ్చారు. గతంలో అలంపూర్ నుంచి అధికంగా వలసలు ఉండేవని, ప్రస్తుతం పరిస్థితుల్లో వచ్చిన మార్పుని ప్రజలు గుర్తించాలన్నారు. మల్లమ్మకుంట రిజర్వాయర్ ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు కేసీఆర్.



నెట్టెంపాడు పెండింగ్ పనులు పూర్తి చేస్తామని చెప్పారు. రైతుల దగ్గర 3 హెచ్.పి. లేదా 5 హెచ్.పి. మోటర్లు ఉంటాయని.. ఇదే జిల్లాలో పుట్టిన పీసీసీ అధ్యక్షుడు రైతులు 10 హెచ్.పి. మోటార్లు పెట్టుకోవాలని చెబుతున్నారని, వాటికి డబ్బులెవరిస్తారని ప్రశ్నించారు కేసీఆర్.

### రైతుబంధు, 24గంటల కరెంటు వేస్ట్ అంటున్నరు కాంగ్రెస్

'ఇవాళ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నరు. మాజీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఏమంటున్నడంటే ప్రజలు కట్టే పన్నులన్నీ కేసీఆర్ రైతుబంధు ఇచ్చి వేస్ట్ చేస్తున్నడని మాట్లాడుతున్నడు. రైతుబంధు వేస్టా..? రైతుబంధు ఉండాలా..? రైతుబంధు కావాలంటే అలంపూర్‌లో విజయుడు గెలవాలి. ఆయనను గెలిపిస్తే రూ.10వేలుగా ఉన్న రైతుబంధును సంవత్సరానికి రేపు రూ.16వేలు చేస్తాం. కాంగ్రెస్ నాయకులు కరెంటు కూడా వేస్ట్‌గా ఇస్తున్నడు 24 గంటలు. అవసరం లేదు. మూడు గంటలు సరిపోతది అంటున్నారని, మూడు గంటల కరెంటు సరిపోతుందా..? 24 గంటల కరెంటు ఉండాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలి. ఇక్కడ విజయుడు గెలిస్తేనే బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే దోపిడీ రాజ్యం వస్తది. మళ్లీ ఎవరి చేతులో ఏం ఉండదు. తర్వాత మళ్లీ మొదటికే వస్తుంది అంటూ హెచ్చరించారు.

రైతుబంధు, 24గంటల కరెంటు వేస్ట్ అంటున్నరు కాంగ్రెస్ఇవాళ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నరు. మాజీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఏమంటున్నడంటే ప్రజలు కట్టే పన్నులన్నీ కేసీఆర్ రైతుబంధు ఇచ్చి వేస్ట్ చేస్తున్నడని మాట్లాడుతున్నడు. రైతుబంధు వేస్టా..? రైతుబంధు ఉండాలా..? రైతుబంధు కావాలంటే అలంపూర్‌లో విజయుడు గెలవాలి. ఆయనను గెలిపిస్తే రూ.10వేలుగా ఉన్న రైతుబంధును సంవత్సరానికి రేపు రూ.16వేలు చేస్తాం. కాంగ్రెస్ నాయకులు కరెంటు కూడా వేస్ట్‌గా ఇస్తున్నడు 24 గంటలు.



అవసరం లేదు. మూడు గంటలు సరిపోతది అంటున్నారని, మూడు గంటల కరెంటు సరిపోతుందా..? 24 గంటల కరెంటు ఉండాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలి. ఇక్కడ విజయుడు గెలిస్తేనే బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే దోపిడీ రాజ్యం వస్తది. మళ్లీ ఎవరి చేతులో ఏం ఉండదు. తర్వాత మళ్లీ మొదటికే వస్తుంది అంటూ హెచ్చరించారు.

### సామాన్యుడు విజయుడు ఫోజులు కొట్టేవాడు కాదు

పేదరికం నుంచి వచ్చినవాడు, పేదల బాధలు తెలిసినవాడు, ఓ సామాన్యుడు విజయుడు ఈసారి అలంపూర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని, ఆయన ఫోజులు కొట్టేవాడు కాదని.. ఆయన్ను గెలిపించాలని సూచించారు సీఎం కేసీఆర్. విజయుడిని గెలిపిస్తేనే బీఆర్ఎస్ ప్రభుత్వ ఏర్పాటవుతుందని, మన మేనిఫెస్టోలోని అంశాలన్నీ అమలు చేసుకోగలుగుతామని వివరించారు. తానే నేరుగా అలంపూర్ వచ్చి కూర్చుని సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రజల కోసం పుట్టిన పార్టీ. అభ్యర్థుల గుణగణాలతోపాటు వారి వెనుకున్న పార్టీల చరిత్ర కూడా చూడాలి. ఏ పార్టీ ఏం చేసిందో ప్రజలు ఆలోచించాలి. కాంగ్రెస్ వస్తే.. మళ్లీ అవే ఆకలి చావులు, కరెంటు కష్టాలు, రైతుల ఆత్మహత్యలు ఉంటాయి. తెలంగాణలో అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ ను గెలిచిపించాలి" అని కేసీఆర్ ప్రజలను అభ్యర్థించారు.

# మద్యం విక్రయాలపై నిఘా ఉంచాలి

**ప్రచారాలకు వినియోగించే వాహనాల ఖర్చు అభ్యర్థుల ఖాతాలోనే చూపాలి - ఎన్నికల వ్యయపరిశీలకులు భేరా రామ చౌదరి**



నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:ఎన్నికల్లో పోటీచేసే అభ్య ర్థులు ఓటర్లను ప్రలోభపెట్టేందుకు మద్యం పంపిణీచేసే అవకాశాలు ఉండడంతో ఎక్సైజ్ శాఖ తనిఖీ బృందాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని నాగర్ కర్నూల్ జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు భేరా రామ చౌదరి అధికారులకు సూచించారు.జిల్లాలోని 67 మద్యం దుకాణాలపై పటిష్టంగా పెట్టాలని ఆదేశించారు.ఎన్నికల్లో మద్యం పంచి ఓటర్లను ప్రభా వితం చేయకుండా ఎక్సైజ్ శాఖతోపాటు ఎన్నికల ను సక్రమంగా నిర్వహించేందుకు ఏర్పడిన సర్వై వల్, టాస్క్‌ఫోర్స్, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ బృందాలు పకడ్బందీగా తనిఖీ చేయాలని సూచించారు.ముఖ్యంగా ఎన్నికల్లో పోటీ ఉండే అభ్యర్థుల ద్వారా మద్యం దుకాణాలకు వచ్చే కూపన్లు లేదా క్రెడిట్ సందేశాల ద్వారా మద్యం విక్రయాలు ఏవైనా జరుగుతున్నాయా అని గుర్తించాలన్నారు.అలాంటి వాటిపై పటిష్టంగా ఏర్పాటు చేయాలని సూచించారు.అదేవిధంగా ఎన్నికల సందర్భంగా ప్రచార రథం కోసం వినియోగించే వాహనాలకు అయ్యే ఖర్చులను తప్పనిసరిగా అభ్యర్థుల ఖర్చులో చేర్చాలని ఎక్స్పెండిచర్ మోడల్ అధికారులకు ఆయన సూచించారు.అదేవిధంగా జిల్లా లోని మద్యం దుకాణాలకు సరఫరా అయ్యే తిమ్మాజిపేట తెలంగాణ బేవరిస్ కార్పొరేషన్ లిమిటెడ్ డిపో కొల్లాపూర్ నియోజక వర్గానికి వనపర్తి జిల్లా నుండి సరఫరా అయ్యే డిపోలపై నిగా ఉంచినట్లు ఆయన తెలిపారు.

# అభివృద్దే నిరంజన్ రెడ్డి విజయానికి బాటలు

- 26 వార్డు నుంచి దాదాపు 300 మంది చేరికలు
- మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి





వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ : నియోజకవర్గ పరిధిలో, జిల్లా కేంద్రంలో జరిగిన అభివృద్దె బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విజయానికి బాటలు అవుతాయని మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని 26 వ వార్డులో మంద రాజు ఆధ్వర్యంలో దాదాపు 300 మంది వార్డు ప్రజలు మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ముందుగా వారికీ ఆమె పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రజలందరు ఆశీర్వదించి ఎమ్మెల్యే గా సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించిన తరువాత వ్యవసాయ శాఖ మంత్రిగా అటు రాష్టంలో వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేస్తూ దేశం మొత్తం తెలంగాణ వైపు చూసెల ఇటు రాష్టంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నియోజకవర్గాల సరసన వనపర్తి నియోజకవర్గం ను నిలిపారని ఆమె వివరించారు. ఈ నెల 30 వ తేదిన జరిగే శాసనసభ ఎన్నికల్లో సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని అభివృద్ధి లో అందరు భాగ్యస్వాములు కావాలని ఆమె ప్రజలను విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా రీజనల్ అథారిటి సభ్యులు అవుల రమేష్, నాయకులు సురేందర్, బాలస్వామి, శ్రీను, పోతులపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ సోదరులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా - కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తూడి మేఘా రెడ్డి



వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో ఉన్న నన్ను మీరు ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే నియోజకవర్గ పరిధిలో ఉన్న క్రైస్తవులను గుండెల్లో పెట్టుకని చూసుకుంటానని తూడి మేఘారెడ్డి అన్నారు.ఆదివారం వనపర్తి పట్టణంలోని తాడిపర్తి సమీపంలో గల పరలోక అగ్ని ప్రార్థన మందిరం.యం బి చర్చి ,టౌన్ చర్చి,మరియప్ప పాస్టర్ చర్చలను ఆయన సందర్శించి క్రిస్టియన్లను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఆశీర్వదించి పంపిస్తే ప్రభుత్వం తరఫున వనపర్తి నియోజకవర్గంలోని క్రిస్టియన్ల కే మొదటి ప్రయారిటీ ఇస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయా చర్చిల పాస్టర్లు ఆయనను ప్రత్యేకంగా ఆశీర్వదించారు.వనపర్తి మున్సిపాలిటీ కౌన్సిలర్ వెంకటేష్ సతీష్ మాజీ సర్పంచ్ సత్యశిల్లారెడ్డి వనపర్తి పట్టణ కాంగ్రెస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.